రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



## బ్యాంకులను సందర్శించిన వ్యవసాయ అధికారి రమేశ్

**శామీర్‌పేట, జూలై 19, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో లక్ష రూపాయల రుణమాఫీ చేయటంతో శామీర్‌పేట మండల పరిధిలో ఉన్న సుమారు 9బ్యాంకులను సందర్శించగ, రైతుల ఖాతాల్లో సుమారు 4కోట్ల రూపాయల వరకు జమ జరిగినట్లు, 99శాతం వరకు మొదటి విడతకు సంబంధించి రుణమాఫీ జరిగినట్లు శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి సిహెచ్ రమేశ్ పేర్కొన్నారు. దీనిలో శామీర్‌పేట మండల రైతులతో పాటు కొందరు ఎంసిపల్లి మండల రైతులు, తూం కుంట మున్సిపాల్టీ పరిధిలోని రైతులు కూడ దీనిలో ఉంటారని అన్నారు. శుక్రవారం శామీర్‌పేట మండల పరిధిలో ఉన్న సుమారు 9బ్యాంకులను సందర్శించి రుణమాఫీకి సంబంధించి వివరాలు సేకరించటం జరిగిందని అన్నారు. దాదాపు 99శాతం రైతులకు మొదటి విడత రుణమాఫీ రైతులు పొందారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగ రుణమాఫీ అమలును బ్యాంకులను సందర్శించి బ్యాంకర్లతో మాట్లాడి వివరాలు సేకరించినట్లు, కొందరికి ఏదైనా పాసుబుక్, ఇతర ఇబ్బంది ఉంటే మాత్రం త్వరలో పరిశీలిన తరువాత అర్హులైన వారికి మొదటి విడత రుణమాఫీ జరుగుతుందని ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వలసకూలీ మృతి

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 19, ప్రభాత వార్త:** రోడ్డు దాటుతున్న వ్యక్తిని వేగంగా ప్రయాణిస్తున్న మహేంద్ర థార్ కారు ఢీ కోట్టగా తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సంఘటన వివరాలు పోచారం ఐటీసీ పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. ఈ నెల 18 వ తేది సాయంత్రం వలసకూలీ ఒకరు వరంగల్ జాతీయ రహదారిపై జోడిమెట్ల వద్ద రోడ్డు దాటుతుండగా ఉప్పల్ వైపు నుండి బీబీనగర్ వైపు వెళ్తున్న మహేంద్ర థార్ కారు ( టీఎస్ 30 జె 7200 ) ఢీకోట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన బాధితుడ్ని స్థానిక ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం నగరంలో గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు మద్యప్రదేశ్‌లోని భాటోడియాకుర్ద్ పరిధిలోని గుజర్‌ఘాట్‌కు చెందిన ఉదేశ్‌రాజ్ ( 29 )గా పోలీసులు తెలిపారు. బ్రతుకుదెరువు కొరకు ఇక్కడికి వచ్చి నారపల్లిలో నివాసం ఉంటూ కూలీ పని చేసేవాడని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు.



పూడూరు మండలం ధామగుండం అడవిలో సిఎం సభకు స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టల్ ప్రతీక్‌జైన్, ఎస్‌పి నారాయణరెడ్డి

## 28న సిఎం, రక్షణశాఖ మంత్రి రాక

**పూడూరు, జూలై 19, ప్రభాతవార్త :** ఈనెల 28వతేదీన వికారాబాద్‌జిల్లా పూడూరు మండలం పరిధిలోని దామగుండం అటవీ ప్రాంతంలో నిర్మించతలపెట్టిన నేవీరాడార్ శంకుస్థాపన కార్యక్రమానికి తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌లు హాజరవుతున్నారని పరిగి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు టి రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్‌పి నారాయణ రెడ్డిలతో కలిసి శంకుస్థాపన ఏర్పాట్లతోపాటు, హెలి ప్యాడ్, సభాస్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రూ.2వేల5వందల కోట్లనిధులతో ఏర్పాటు అయ్యే నేవీరాడార్ ఈ ప్రాంతానికి రావడం అదృష్టంగా భావిం చాలని, దీంతో ఇక్కడ యువతకు ఉపాధీ అవకావాలు మెరుగు పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సతీష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు పి రఘునాథ్‌రెడ్డి, కదుమూరు ఆనందం, పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటయ్యా, నాయకులు నర్సింహ్మారెడ్డి, బి శ్రీనివాస్‌గుప్త, అజీంపటేల్, పలు శాఖల అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను రారాజుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, చల్ల నరసింహారెడ్డి**



మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన నాయకులు

**శంషాబాద్, జూలై19, ప్రభాతవార్త:** వ్యవసాయాన్ని పండుగలా మార్చి రైతులను రారాజుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆ క్రమంలో రూ.2లక్షల రుణమాఫీ అమలు చేయడం ఓ చరిత్రాత్మక విజయమని రా ష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్ల నరసింహారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్‌బాబు చిత్రప టాలకు పాలభిషేకం నిర్వహించారు. శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు నరేందర్ సులోచన శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సంజయ్‌యాదవ్ కౌన్సిలర్లు అమృత రెడ్డి కాంగ్రెస్ నాయకుల బండి శ్రీకాంత్ యాదవ్ తా జ్‌బాబా బంగారం కుమార్ బొబ్బిలి శేఖర్ ముదిరాజ్ చిలకమర్రి మహేందర్ లింగం యాదవ్ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**తలకొండపల్లి, జూలై19, ప్రభాతవార్త:** రైతుల రుణమాఫీ మాట ఇచ్చాం ఇప్పుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నా మని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువార రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు ఏకకాలంలో రుణ మాఫీ చేసిన సందర్భంగా శుక్రవారం తలకొండపల్లి మం డలంలోని మెదక్‌పల్లి గట్టిఇప్పలపల్లి చౌదర్‌పల్లి గ్రామ పంచాయతీలలో రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి మండల మాజీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి భగవాన్‌రెడ్డి రఘురాములు డేవిడ్ జోగు రమేష్ రేణురెడ్డి ప్రదీప్‌రెడ్డి విజేందర్‌రెడ్డి ఎంపిడివో శ్రీకాంత్, తహసీల్దార్ రంగారెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ మాజీ సర్పంచులు రమేష్ యాదవ్ శ్రీశైలం నాయకులు రాజశేఖర్ సొప్పరి సీను విష్ణుగౌడ్ పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారుల మధ్య ఘర్షణ

**మర్పల్లి జులై 19 ప్రభాతవార్త :** మర్పల్లి తహాశిల్ధార్ కార్యలయంలో శుక్రవారం నాడు భూమి వివాదంలో ఇరువురి మద్య మాట మాట పురిగి ఘర్షణకు దారి తిసింది సిరిపూరం గ్రామానికి చెందిన సీఎం నర్సింలు, మల్లేశం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జయరాజ్ మధ్యన ఒక భూమి విషయమై మాట మాట పెరిగి ఘర్షనకు దారితీయగా ఇరువురు కోట్టకున్నారు. తీనితో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు భయందోళనకు గురై పోలీసులకు సమాచారం అందజేశారు. సీయం నర్సింలు అక్కడ ఉన్న రూల్ దండా తీసుకోని మల్లేష్ ని కోట్టాగా మల్లేష్ తలకి గాయం అయింది ఎస్ఐ సురేష్ అక్కడకు చెరుకోని ఇరు వర్గాలను నచ్చజేప్పి కేసు నమోదు చెసుకోని దర్యాప్తు చేస్తున్న ఎస్ ఐ తేలిపారు.

# చిన్నారి కిడ్నాప్ కేసులో దోషికి శిక్ష

## పది సంవత్సరాలు జైలు..పదివేల జరిమానా

**ఘట్‌కేసర్, జూలై 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో గత సంవత్సరం ఓబాలికను కిడ్నాప్ చేసిన దోషికి కుశాయిగూడ-మల్కాజ్‌గిరి జిల్లా ఫోక్సో న్యాయస్థానం శిక్ష ఖరారు చేస్తూ తుది తీర్పు వెలువరించింది. నిందితుడు రావురి సురేశ్ (30)పై పోక్సో చట్టం ఐపీసీ 363, 342, సెక్షన్లు 6, 18 ప్రకారం కోర్టు 10 సంవత్సరాలు జైలు శిక్షతో పాటు రూ.10,000లు జరిమానా విధించింది. ఈకేసులో కిడ్నాప్‌కు గురైన బాధితురాలికి లక్ష రుపాయల నష్టపరిహారం చెల్లించాలని కోర్టు అధికారులకు తెలియజేసింది. బాలిక కిడ్నాప్ కేసులో కీలక భూమిక పోషించిన అప్పటి ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి నిందితుడికి శిక్ష పడేలా చేసినందుకు రాచకొండ పోలీసు ఉన్నతస్థాయి అభినందించారు. ఘట్‌కేసర్‌లో గత సంవత్సరం జూలై 5న రాత్రి 8 గంటలకు ఇడబ్ల్యుఎస్‌కాలనీకి చెందిన నాలుగేళ్ల చిన్నారి కృష్ణవేణిని స్థానికుడైన మదన్‌మోహన్‌రావు కుమారుడు రావురి సురేశ్ చారీ (30) అపహరించుకుపో యాడు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో కిడ్నాపర్ సురేశ్‌ను జీఆర్‌పీ పోలీసులు పట్టుకొని చిన్నారిని కాపాడారు. కిడ్నాప్ ఘటన జరిగిన కొన్ని గంటలలోపే రాచకొండ పోలీసులు గాలింపు చేపట్టి చిన్నారిని క్షేమంగా కాపాడి తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీకి చెందిన భరత్, రాజేశ్వరీల పాప కృష్ణవేణి (4) జూలై 5న రాత్రి 8 గంటల సమయంలో చాక్లెట్ కోసం స్థానిక కిరాణ దుకాణంకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన పాప తల్లిదండ్రులు స్థానికులతో కలిసి అంతటా వెతికినా ఆచూకి లభించకపోవడంతో ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేయగా ప్రత్యేక బృందాలనే ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. మల్కాజ్‌గిరి డీసీపీ జానకీ ఘటనా స్థలానికి చేరుకొని చిన్నారి తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని పాపను రక్షించాలని అధికారులను ఆదేశించారు. ఘట్‌కేసర్ పరిసర ప్రాంతాల్లోని సీసీ టీవీ కెమెరాలను పరిశీలించగా సురేశ్ అనే వ్యక్తి చిన్నారిని అపహరించుకొని పోయినట్లు గుర్తించారు. దీంతో పాప, సురేశ్‌ల పోటోలను సోషల్ మీడియాలో వైరల్ చేసి అన్ని పోలీస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్లు, బస్‌స్టేషన్లకు సమాచారం ఇచ్చి బృందాలుగా వెళ్లి స్థానిక యువకులతో కలిసి పోలీసులు తనిఖీలు నిర్వహించారు. సురేశ్ సెల్‌పోన్ నెట్‌వర్క్ లోకేషన్ ఆధారంగా పోలీసులు పలు చోట్లగాలింపు ముమ్మరం చేశారు. కాగా సికింద్రాబాద్



కిడ్నాపర్ నుంచి బాలికను రక్షించిన సీపీ చౌహాన్, సీఐ మహేందర్‌రెడ్డి

రైల్వేస్టేషన్‌లో కిడ్నాపర్ సురేశ్ చిన్నారితో కలిసి రైలు ఎక్కడానికి ప్రయత్నించగా జీఆర్‌పీ పోలీసులు ప్రవీణ్, నాగరాజు, వంశీలు గమనించి అదుపులోకి తీసుకొని విచారించి ఘట్‌కేసర్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ అశోక్‌లో వెళ్లి కిడ్నాపర్ సురేశ్‌ను అదుపులోకి తీసుకొని చిన్నారి కృష్ణవేణిని ఘట్‌కేసర్‌కు తరలించారు. రాచకొండ సీపీ డిఎస్.చౌహాన్, మల్కాజ్‌గిరి డీసీపీ జానకీ, ఏసీపీ నరేశ్‌రెడ్డిలతో పాటు వచ్చి చిన్నారిని ఎత్తుకొని ఘట్‌కేసర్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలోని ఇంటికి తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. అప్పట్లో చిన్నారి కిడ్నాప్ కేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. సీఐ మహేందర్‌రెడ్డి నిందితుడికి శిక్ష పడేలా కోర్టుకు నివేదికలు సమర్పించడంతో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.ఉపేందర్ ద్వారా విచారణ పూర్తి కావడంతో దోషికి కోర్టు 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు పదివేల రుపాయల జరిమానా విధించింది. బాధితురాలు కృష్ణవేణికి లక్ష రుపాయలు నష్ట పరిహారంగా అందజేయాలని అధికారులను ఆదేశించింది.

# కొడంగల్ పేరు చరిత్రలో నిలుస్తుంది

**సిఎం రేవంత్‌రెడ్డి వల్లే ఈ ప్రాంతం ఖ్యాతి**
**ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తాం**
**పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి**

**కొడంగల్, జూలై 19ప్రభాతవార్త** కొడంగల్ నియోజకవర్గం పేరు చరిత్రలో నిలుస్తుందని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మేన్, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొడంగల్ పట్టణంలో రైతులు, నాయకులతో కలిసి ఊరేగింపుగా తరలివచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ ప్రాంతం నుంచి ప్రాతినిత్యం వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వల్ల కొడంగల్ ప్రాంతం ఖ్యాతి పెరిగిందన్నారు. పీసీసీ అద్యక్షులుగా, ముఖ్యమంత్రిగా ప్రజల మన్ననలు పొంతున్నారని కొనియాడారు. చిన్న వయస్సులోనే పెద్ద బాధ్యతను మోస్తు అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను ఆయనఅమలు చేస్తారని చెప్పారు. గత ప్రభుత్వం రైతుల రుణాలను మాఫీ చేయడంలో విఫలమైందని ఆరోపించారు. నాలుగు విడదల్లో రుణమాఫీ చేయడం వల్ల వడ్డీకి కూడా సరిపోలేదన్నారు. రైతుల అప్పులు అలాగే మిగిలిపోయాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తున్నట్లు తెలిపారు. మొదటి విడతలో రూ.1లక్షలోపు రుణాన్ని మాఫీ చేసినట్లు తెలిపారు. ఈ నెల చివరలో లక్షన్నర రుణమాఫీ అవుతుందన్నారు. అగష్టు 15వ తేదిలోపు రూ.2లక్షల రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామన్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే చెప్పినట్లుగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు వరకు ఉచిత కరెంటు, ఏక కాలంలో రైతుల పంట రుణాలను మాఫీ చేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరెన్నో సంక్షేమ పథకాఉ ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తారని తెలిపారు. రైతుల పంట రుణాలను మాఫీ చేసినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఏకకాలంలో అప్పు మాఫీ చేయడం వల్ల రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, మాజీ జడ్పీటీసీ ఏన్గుల భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, కొడంగల్ నయ్యూం, శ్రీకాంత్, మాజీ సర్పంచ్‌లు సయ్యద్ అంజద్, పకీరప్ప, చిదిరి వినోద్‌కుమార్‌లతో పాటు ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న గురునాథ్‌రెడ్డి



సీఎం రేవంత్‌రెడ్డికి పాలాభిషేకం చేస్తున్న వజ్రేశ్‌యాదవ్, పావనియాదవ్

## రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**ఘట్‌కేసర్, జూలై 19, ప్రభాతవార్త:** రైతు ఋణమాఫీ చేసి సీఎం రేవంత్‌రెడ్డి రైతుబాంధవుడిగా నిలిచారని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. రైతులకు రెండు లక్షల ఋణమాఫీ అమలు చేయడంతో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డికి క్షారాభిషేకం చేశారు. చిత్రపటానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు టి.వజ్రేశ్‌యాదవ్, ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్‌లతో పాటు నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎంకు పాలాభిషేకం నిర్వహించారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు సీఎం ఋణమాఫీ చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ వైఎస్ ఎంపిపి కర్రె జంగమ్మ, మాజీ సర్పంచులు అబ్బసాని యాదగిరియాదవ్, మెడబోయిన వెంకటేశ్, మాజీ ఎంపిటిసి సగ్గు అనిత, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, మున్సిపల్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, సొసైటీ డైరక్టర్ గోపు బాల్‌రాజ్, కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ్, బత్తుల నరేశ్‌యాదవ్, కుతాడి రవీందర్, మాజీ ఉపసర్పంచ్ రాజబోయిన యాదగిరియాదవ్, మాజీ వార్డుసభ్యులు కొంతం రాంరెడ్డి, బొక్క ప్రభాకర్‌రెడ్డి, బర్ల దేవేందర్, కోరుబోతు నాగరాజు, బొంత వెంకటేశ్, బొక్క జంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, నాయకులు పాల్గొన్నారు.

# బదిలీల టెన్షన్‌లో..ప్రభుత్వ అధికారులు, సిబ్బంది



మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ భవనం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 19, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఏ ప్రభుత్వ కార్యాలయాన్ని సందర్శించినా అధికారులు, సిబ్బంది బదిలీల విషయం వెలుగు చూస్తుంది. ఇటు కలెక్టరేట్‌లో..అటు మండలాల్లోనూ, మున్సిపాల్టీల్లోనూ వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో బదిలీల విషయంపైన చర్చలు జరుగుతున్నాయి. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 4సంవత్సరాలకు పై బడిగా పనిచేస్తున్న వారిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం బదిలీలు చేస్తుండటంతో అధికారులు, సిబ్బంది టెన్షన్‌లో కనిపిస్తున్నారు. ఈ నెల 20వ తేదీ వరకు బదిలీలు ప్రక్రియ పూర్తి కానున్నట్లు సమాచారం. అయితే ఒకటి రెండు రోజుల్లో బదిలీల ఉత్తర్వులు చేతికి అందుతాయని సంబంధిత అధికారులు, సిబ్బంది పేర్కొంటున్నారు. ఏడాదిలోపు రిటైర్మెంట్ ఉన్న వారిని మాత్రం బదిలీలకు

**జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన వైనం**

పరిగణలోకి తీసుకోవటం లేదని, సడలింపు ప్రభుత్వం ఇచ్చినందని ఆ పైన ఉన్న వారిని బదిలీలు చేస్తున్నారని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. బదిలీలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రామాణికంగ తీసుకుని చేస్తున్నారని సమాచారం. బదిలీలకు సంబంధించి అర్హులైన వారు ఈ నెల మొదటి వారంలోనే ధరఖాస్తులు చేసుకున్నట్లు సమాచారం. కొందరు జిల్లా పరిధిలో, మరి కొందరు ఇతర జిల్లాలకు కూడ బదిలీలు అవుతున్నట్లు తెలుస్తుంది. 4ఏళ్ల సీనియార్టికి పైబడి ఒకే చోట పనిచేస్తున్న వారిని బదిలీలు చేస్తున్నారని, దీనిలో కూడ 40శాతం లోపు ఉన్న వారు బదిలీలు కావటం లేదని, ఆపైన ఉన్న వారు బదిలీలు అవుతున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వివిధ శాఖలకు సంబంధించిన విధి నిర్వాహణలో ఒకే చోట సీనియారిటీ ఉన్న అధికారులను, సిబ్బందిని బదిలీలు చేయటం ప్రాధాన్యతను సంతరించుకుందని చెప్పవచ్చు. జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా స్థాయి అధికారులు కొందరు, సిబ్బంది కొందరు, అదే విధంగ జిల్లా పరిషత్‌లో, మండల పరిషత్‌లలో, మండల తహసీల్దార్ కార్యాలయాల్లోనూ, ఇతర వివిధ శాఖలలోనూ అధికారులు, సిబ్బంది బదిలీలు తప్పనిసరి కావటంతో ఇక జిల్లాకు కొత్త వారు అధికారులు, సిబ్బంది బదిలీలతో రానున్నట్లు చెప్పవచ్చు. ప్రభుత్వ ఉద్యోగ వర్గాల్లో బదిలీలపైనే చర్చలు జరుగుతున్నాయి. ఒకటి, రెండు రోజుల్లోనే బదిలీ ఉత్తర్వులు అందుతాయని, కొందరికి ఇప్పటికే ఎక్కడికి బదిలీ అవుతున్న విషయం కూడ తెలిసినట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టి 7నెలలు పూర్తి చేసుకోవటంతో అధికార యంత్రాంగం బదిలీలు జరుగుతుండటం చర్చనీయాంశంగ మారింది. కొన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఇప్పటికే బదిలీలకు సంబంధించి తప్పని సరి బదిలీ నేపథ్యంలో ఇతర ప్రాంతాలకు వెళ్లటానికి ప్రయత్నాలు కూడ చేసుకుంటున్నట్లు కూడ సమాచారం. ఏది ఏమైనా జిల్లా వ్యాప్తంగ అధికారుల, సిబ్బంది బదిలీల విషయ చర్చనీయాంశంగ మారింది.

## గ్రామాల్లో రుణమాఫీ సంబరాలు

**సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**

**శామీర్‌పేట, జూలై 19, ప్రభాతవార్త**

మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి, లక్ష్మాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి, లక్ష్మాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొని రైతుల ఖాతాల్లో రుణమాఫీ జమ జరిగి రుణం మాఫీ కావటంతో సంతోషంతో రైతులు, కాంగ్రెస్ నాయకులు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు. అయితే ఉద్దెమర్రిలో రైతు సంఘం ఆద్వర్యంలో రుణమాఫీ సందర్బంగ సంతోషంతో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి రైతులు పాలాభిషేకం చేశారు. ఉద్దెమర్రిలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ రైతు సంఘం అధ్యక్షులు ఎస్.మల్లారెడ్డి, మాజీ సర్పంచులు పి.బాలనర్సింహ్మా, డి.వెంకటేశ, కాంగ్రెస్ నాయకులు ఎన్.విష్ణుగౌడ్, పి.బాలరాంరెడ్డి, పి.వెంకట్‌రెడ్డి, ఎన్.ప్రభాకర్‌రెడ్డి, ఎస్.రాజిరెడ్డి, ఆంజనేయులు, ఎ.మల్లేశ్, కె.నర్సింలు, సిహెచ్ రాములు, ఎన్.ఆగయ్య, ఎన్.బాల్‌రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు. అదే విధంగ లక్ష్మాపూర్ గ్రామంలో రుణమాఫీ సందర్బంగ కాంగ్రెస్ నాయకులు, రైతులు సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవటానికి, ప్రోత్సహించటానికి ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగ రుణమాఫీ చేసితీరిందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొంటూ హర్షం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ చేసినందుకు సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బండి జగన్నాదం, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కటికల గోపి, నాయకులు ఎం.వీరేశం, కె.లక్ష్మణ్, సంతోష్‌గౌడ్, కె.వెంకటస్వామి, జయల పాండు, కె.అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



శిధిలావస్థకు చేరుకున్న తరగతి గదులను పరిశీలిస్తున్న కడా ప్రత్యేకాధికారి

## పాఠశాలలను పరిశీలించిన కడా ప్రత్యేకాధికారి

**కొడంగల్, జూలై 19ప్రభాతవార్త** కొడంగల్ పట్టణంతో పాటు మండల పరిధిలోని హస్నాబాద్ తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి పరిశీలించారు. శుక్రవారం పట్టణంలోని ప్రాథమిక పాఠశాలతో పాటు హస్నాబాద్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. ఆయా పాఠశాలల్లోని తరగతి గదులు శిధిలావస్థకు చేరుకోవడంతో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన సమస్యలపై కడా ప్రత్యేకాధికారికి వివరించడంతో శుక్రవారం కాంగ్రేస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్‌తో కలిసి ఆయా పాఠశాలలను పరిశీలించారు. శిధిలావస్థకు చేరుకున్న తరగతి గదుల పునఃనిర్మాణానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



ఉద్దెమర్రి గ్రామంలో రుణమాఫీ కావటంతో కాంగ్రెస్ నాయకులు, రైతులు సిఎం చిత్రపటానికి పాలిభిషేకం చేసిన దృశ్యం



## మెదక్‌పల్లి పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే

**తలకొండపల్లి, జూలై19, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలం మెదక్‌పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలను పరిశీలించి ఎమ్మెల్యే విద్యార్థులతో ముచ్చటించారు. మీరందరూ శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని అన్నారు. ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి 25 లక్షల రూపాయలు మంజూరు చేస్తా మని హామీ ఇచ్చారు. అనంతరం రుణమాఫీ పట్ల సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## సురభివాణిదేవిని కలిసిన సిఎల్ శ్రీనివాస్ యాదవ్



**తలకొండపల్లి, జూలై19, ప్రభాతవార్త:** శాసనమండలి సభ్యురాలు సురభివాణిదేవిని మర్యాదపూర్వకంగా బిఆర్‌ఎస్‌పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం కలిశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు వెంకటయ్య లింగం గౌడ్ బిఆర్‌ఎస్ యువనాయకుడు శరత్‌చంద్ర శర్మ మహేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

## సందరం సర్టిఫికెట్లకోసం స్లాట్ బుక్ చేసుకోండి : ఏపిఎం



**కేశంపేట, జూలై19, ప్రభాతవార్త:** కేశంపేట మండల కేంద్రంలో గల మండల మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో శుక్రవారం బుద్ధి మాంద్యం గల పిల్లల తల్లిదండ్రులతో పేరెంట్స్ మిటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో డిఆర్డీఏ మండల ఏపియం భగవంతు మాట్లాడుతూ సదరం సరిఫికెట్ కొరకు స్లాట్ బుక్ చేసుకోవాలని ఇది నిరంతర ప్రక్రియ అని భగవంతు తెలిపారు. ప్రభుత్వం ద్వారా అందించే ఫిజియోథెరపీ సేవలను ప్రతి నెల జరుగుతాయని ఒక నెలలో రెండుసార్లు చేస్తారని ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశానికి జిల్లా ప్రొఫెషనల్ స్పీచ్ థెరఫీ సురక్షిత సెంటర్ నిర్వాహకులు సిసి నర్సింహా సీఆర్పీ అనిత యాక్టివిస్ట్ వసంత ఆయా మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విధిగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి : ఎమ్మెల్యే



**కేశంపేట, జూలై19, ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలునాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మండల ప్రత్యేక అదికారి రాజా రత్నం తాజామాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం కేశంపేట మండల మహిళాఅధ్యక్షురాలు అనసూయ కేశంపేట ఎంపిడివో రవిచంద్ర కుమార్‌రెడ్డి ఏపిఎం భగవంతు ఈజిఎస్ టెక్నికల్ అసిస్టెంట్ నీలకంఠం బాబు ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు



**మొయినాబాద్, జూలై19, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు మొయినాబాద్ మండలంలోని పలు పాఠశాలలను కస్తూర్బాగాంధీ నజీబ్ నగర్ పెద్దమంగళారం ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు మొయినాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మొయినాబాద్ మండలంలోని కస్తూర్బాగాంధీ పాఠశాల నజీబ్‌నగర్ పెద్దమంగళారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఎంఈవో వెంకటయ్యతో కలిసి సందర్శించారు. అనంతరం ఆయన పాఠశాలలోని విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ బుక్స్ మరియు యూనిఫామ్ విద్యార్థులకు అందరికీ అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఐఎఫ్‌పి ప్యానల్స్ వర్కింగ్ స్టేటస్ మరియు వాటి ఉపయోగం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండల ఎంఈవో వెంకటయ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు

**షాబాద్, జూలై 19, ప్రభాతవార్త :** అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తమ ధ్యేయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. షాబాద్ మండలంలోని సీతారాంపూర్, మద్దూర్, చర్లగూడ, దైవాలగూడ, కుమ్మరిగూడ, తిర్మలాపూర్, షాబాద్ గ్రామాలకు చెందిన 9మంది లబ్దిదారులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను శుక్రవవారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆపద సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాం టిదన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ షాబాద్ మండల అధ్యక్షు డు కావలి చంద్రశేఖర్, నాయకులు మహేందర్‌గౌడ్, రాజశేఖర్, ఆంజనేయులు, మహేష్, అనంత్‌రెడ్డి, రాజులబ్దిదారులు పాల్గొన్నారు.



# వీధికుక్కల స్వైరవిహారం

## ప్రజల పైకి దూసుకువస్తున్న శునకాలు బిక్కుబిక్కుమంటున్న జనం

**ఆమనగల్లు, జూలై19, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రంలో కుక్కలు రెచ్చిపోతున్నాయి. గుంపుగుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయం ధోళనలకు గురి చేస్తున్నాయి. ఏక్షణంలో ఏవైపు నుండి దాడులు చేస్తాయో మోననే భయాలు జనాన్ని వెంటాడుతున్నాయి. విపరీతంగా పెరిగిపోయిన శునకరాజులతో పట్టణ జనం హడలిపోతున్నారు. ఒక్కసారిగా జనంపైకి దూసుకువస్తూ గుండెల్లో గుబులు రేకెత్తిస్తున్నాయి. ఇప్పటికే పట్టణంలో కుక్కల దాడులు జరిగిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. కుక్కల దాడుల్లో పలువురు చిన్నారులు గాయపడిన సంఘటనలు నమోదయ్యాయి. రోడ్లపై తిష్టవేసి గుంపులుగా కనిపిస్తున్నాయి. కుక్కలు ఒకదానిపై ఒకటి దాడి చేసుకుంటూ భయందోళనలను రేకెత్తిస్తున్నట్లు ప్రజలు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్ళే చిన్నారులపై కుక్కలు దూసుకువస్తూ భయకంపితులను చేస్తున్నాయి. చిన్నారుల చేతుల్లో ఉండే ఆహారం కోసం కుక్కలు మీదికి దూసుకువస్తున్నాయి. ప్రస్తుతం పట్టణంలోని ప్రతి కాలనీలో కుక్కల సంచారం గుంపులు గుంపులుగా కనిపిస్తుంది. ముఖ్యంగా మాంసం దుకాణాల వద్ద వ్యర్థాల కోసం అవి ఎక్కువగా తిష్ట వేస్తున్నాయి. ద్విచక్రవాహనదారులు వెంటపడి గందరగోళం సృష్టిస్తున్నాయి. కాగా హైదరాబాద్ నగరంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా కుక్కల దాడులు నమోదు అవుతుండడం ఇక్కడి ప్రజల్లో కూడా ఆంధోళన కల్గిస్తున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా కుక్కలు పెద్ద సంఖ్యలో దర్శనమిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో చిన్నారులను బలి తీసుకోవడంతో ఇక్కడి తల్లిదండ్రులు సైతం భయందోళనలను వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు పాఠశాలలు వెళ్ళుతున్న సంధర్భంగా వారి భయందోళనలు మరింత ఆజ్యం పోస్తున్నా యంటున్నారు. కుక్కలను చూస్తే గుండెల్లో గుబులు రేకెత్తిస్తున్నాయని అంటున్నారు. కుక్కలు కరిస్తే ప్రమాదకరమైన రేబీస్, క్షయ వంటి వ్యాధులు సోకి ప్రాణాలను బలితీసుకునే ప్రమాదాలు పొంచి ఉన్నట్లు వైద్యవర్గాలు తెలుపుతున్నాయి. గ్రామ సింహాల ఆగడాలను అరికట్టేందుకు మున్సిపాలిటీ తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



ఆమనగల్లులో భయందోళనలు కల్గిస్తున్న కుక్కల సంచారం

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**కీసర, జూలై19, ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం జడ్పిహెచ్‌ఎస్ పాఠశాల, ప్రైమరీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని కోరారు. విద్యార్థులకు భోజనం మంచిగా పెట్టకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పించాలి

కీసర, జూలై19, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని మండల ప్రత్యేక అధికారి పూర్ణిమ అన్నారు. శుక్రవారం మండలంలోని రాంపల్లిదాయర, జాఫర్‌గూడ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు విద్యార్థులకు ఇవ్వడం జరిగిందా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కిచెన్ షెడ్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిట గ్యామ, పంచాయతీ కార్యదర్శి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ వార్తకు పోటో ఉంది

## నిషేధిత గుట్కాలు విక్రయిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ

**పెద్దేముల్, జూలై 19, ప్రభాతవార్త:** ప్రభుత్వ నిషేదిత గుట్కాలు విక్రయిస్తే చర్యలు తప్పవని పెద్దేముల్ ఎస్ఐ గిరి హెచ్చరించారు. పెద్దేముల్ ఎస్ఐగిరి తెలిపినవివరాలప్రకారం.. శుక్రవారం పెద్దేముల్ మండలం ఆత్కూర్ సమీపంలో ఎస్ఐ తన సిబ్బందితో ప్యాసెంజర్ ఆటోను తనిఖి చేయగా 1030 నిషేదిత గుట్కాలు లభించాయి. వాటి విలువ సుమారు రూ.2390 ఉంటుందని చెప్పారు. గుట్కాలు రవాణ చేస్తున్న వ్యక్తిని విచారించగాగాజీపూర్ గ్రామానికి చెందిన సలాంపాషగా గుర్తించారు. కర్ణాటక రాష్ట్రంలోని కుంచారం నుంచి గుట్కాలను తక్కువ ధరకు తీసుకువస్తుండగా అతడిని పట్టుకున్నట్లు చెప్పారు. నిషేదిత గుట్కాలను స్వాదీనం చేసుకొని సలాంపాషపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

**పెద్దేముల్, జూలై 19, ప్రభాతవార్త:** కరెంటు షాక్‌తో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన వడ్డె హన్మంతు ( 35) ఈనెల 18న మదిరే రాజువ్యవసాయ భూమిలో కూలీ పనుల నిమిత్తం వెళ్ళాడు. పొలములో నీటి డ్రమ్ము తీసుకురావడానికి వెళ్ళిన వడ్డె హన్మంతు పొలము గట్టు దాటుతుండగా ప్రమాదవశాత్తు కరెంటు వైరు తన ఎడమ కాలికి తాకడంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. గ్రామానికి చెందిన చింతల రాములు, మదిరేరాజులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం చికిత్స నిమిత్తం తాండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగాహన్మంతు మార్గమధ్యలో మృతిచెందాడు. ఒర్సు ఎల్లెష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పాఠశాలలో ఫ్రైడే డ్రైడే..పరిశుభ్రత పనులు



జడ్పీహైస్కూల్‌లో మొక్కలు నాటుతున్న చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, హెచ్‌ఎం పాపిరెడ్డి

**ఘట్‌కేసర్, జూలై 19, ప్రభాతవార్త:** వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం మున్సిపల్ కమీషనర్ ఎండి.సాబేర్‌ఆలీ ఆధ్వర్యంలో డ్రైడే-ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ విద్యార్థులుతో కలిసి పాఠశాల పరిసరాలను శుభ్రం చేసి మొక్కలు నాటి నీరు పోశారు. విద్యార్థులు పాఠశాల, తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కడ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ఆమె సూచించారు. ప్రధానోపాధ్యాయులు కొమిరెడ్డి పాపిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీను, పర్యావరణ ఇంజనీర్ రాజేశ్, యోగేశ్, మాజీ వార్డుసభ్యులు ఎండి.రహిముద్దిన్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీరాములు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శివారెడ్డిగూడలో ప్రజలకు మొక్కల పంపిణీ

**ఘట్‌కేసర్, జూలై 19, ప్రభాతవార్త:** ప్రతిఇంటి ఆవరణలో మొక్కలు నాటి పచ్చధనం పెంపొందించుకోవాలని మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 4వ వార్డు పరిధిలోని శివారెడ్డిగూడ మారుతీనగర్‌కాలనీలో శుక్రవారం వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కమీషనర్ సాబేర్‌ఆలీ ఆదేశాల మేరకు ప్రజలకు వివిధ రకాల మొక్కలను పంపిణీ చేశారు. కాలనీవాసులు మొక్కలు తీసుకొని ఇళ్ల ఆవరణలో నాటి నీరు పోసి సంరక్షించాలని మాధవరెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బండారి అంజనేయులుగౌడ్, 1వ వార్డు కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి చిల్మూరి గోపాల్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ మారుతీ, సిబ్బంది పాల్గొన్నారు.

## రావుల్‌పల్లిలో ప్రభుత్వ నిషేధిత గుట్కా పట్టివేత

**కొడంగల్ రూరల్, జులై 19 (ప్రభాత వార్త):** కొడంగల్ మండలంలోని రావుల్‌పల్లి గ్రామంలో వికారాబాద్ జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇంచార్జ్ ఇన్‌స్పెక్టర్ యం.వెంకటేశం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో ప్రభుత్వ నిషేధిత గుట్కాను పట్టుకున్నారు. గ్రామానికి చెందిన శరణప్ప కిరాణ దుకాణంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించగా రూ.1,30,125 విలువ గల ప్రభుత్వ నిషేధిత గుట్కాలు పట్టుబడటంతో వ్యాపారి శరణప్పపై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఇంచార్జ్ ఇన్‌స్పెక్టర్ యం.వెంకటేశం తెలిపారు.

## ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి : మాజీ సర్పంచ్

**పెద్దేముల్, జులై 19, ప్రబాతవార్త:** విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాద్యాయుల సేవలు వెలకట్టలేనివని మాజీ సర్పంచ్ టి. రమేష్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలం రుక్మాపూర్ మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తు బదిలీపై వెళ్ళిన ఉపాద్యాయులు భాగ్యలక్ష్మి, వసంత, పుష్పల తలను మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా మాజీ సర్పంచ్‌లు రమేష్, శివలీల మాట్లాడుతూవిద్యార్థులకు నేర్పిన విద్యాబుద్దులు, పాఠశాల అభివృద్ధికి వారు చేసిన సేవలు చిరస్థాయిగా గ్రామ ప్రజలలో, విద్యార్థులలో గుర్తు ఉంటాయని అన్నారు. ప్రభుత్వ రంగంలో పనిచేసే వారికి బదిలీలు, పదోన్నతులు సహజమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ సుజాత, మాజీ ఎస్‌ఎంసి చైర్మెన్ పెద్ద కుర్వ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పూడూర్ గ్రామ చెరువులో సంతోష్ కోసం గాలిస్తున్న గ్రామస్తులు

## చేపలు పట్టడానికి వెళ్లిన యువకుడు చెరువులో గల్లంతు

**మేడ్చల్, జూలై 19. ప్రభాతవార్త :** చేపలు పట్టడానికి వెళ్లిన ఓ యువకుడు చెరువులో గల్లంతైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల సంతోష్ (29), గ్రామానికి చెందిన మేకల నరేష్‌తో కలిసి చేపలు పట్టడానికి గ్రామ చెరువు వద్దకు శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో వెళ్లారు. చేపలు పడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు సంతోష్ చెరువులో గల్లంతయ్యాడు. సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు చెరువు వద్దకు చేరుకుని అతని కోసం రాత్రి వరకు గాలింపు చర్యలు చేపట్టారు.

## రైల్వే వంతెనలో ట్రాక్టర్ ఇరుక్కుని ట్రాఫిక్ జామ్



వంతెనలో ట్రాక్టర్ ఇరుక్కుపోవడంతో ఏర్పడిన ట్రాఫిక్ జామ్

**మేడ్చల్, జూలై 19. ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలో చిన్నపాటి రైల్వే వంతెనలో ట్రాక్టర్‌తో ఇరుక్కుని తీవ్ర ట్రాఫిక్ జామ్ అయ్యింది. పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న రైల్వే గేట్ వద్ద ఆర్‌యూబి నిర్మాణ పనులు చేపట్టి మూడు సంవత్సరాలు గడుస్తున్న పనులు పూర్తి కాకపోవడంతో పక్కనే ఉన్న చిన్నపాటి వంతెన గుండా వాహన దారులు రాకపోకలు సాగిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం ఈ వంతెన నుంచి ఇటుక ట్రాక్టర్ వెళుతు అందులో ఇరుక్కుంది. దీంతో సుమారు గంటకు పైగా రాకపోకలు ఆగిపోవడంతో తీవ్రట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ట్రాక్టర్ తీసిన తర్వాత ట్రాఫిక్ రాకపోకలు సాగాయి. కాగా రైల్వే ఆర్‌యూబి పనులు పూర్తి కాకపోవడంతో ఏండ్లుగా తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ కష్టాలు ఎప్పుడు తీరుతాయో అని వారు ఆవేదన చెందుతున్నారు.

## త్రిసభ్య కమిటి సభ్యుడుగా నవీన్‌రెడ్డి ఖరారు..!

**మేడ్చల్, జూలై 19. ప్రభాతవార్త :** రాష్ట్రంలో బేవరేజస్ కార్పోరేషన్ ద్వారా మద్యం కొనగోలు దరలను నిర్ధారణ చేసేందుకు గాను ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటి సభ్యుడుగా మేడ్చల్‌కు చెందిన నవీన్‌రెడ్డిని ఖరారు చేసినట్లు తెలిసింది. ఉన్నత స్థాయి ఈ కమిటీ చైర్మన్‌గా రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి ఎం సునీల్ కిషోర్ జైస్వాల్, సభ్యులుగా రిటైర్డ్ ఐఎఎస్ అదికారి కే ఎస్ శ్రీనివాస రాజుతో పాటు మేడ్చల్ మున్సిపాలిటి పరిధిలోని కిస్టాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ ప్రాక్టీసింగ్ సిఎ నవీన్‌రెడ్డిని ప్రభుత్వం నియమించినట్లు సమాచారం.

## రైతుఋణమాఫీపై కాంగ్రెస్ నేతల హర్షం

**ఘట్‌కేసర్, జూలై 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని ఘట్‌కేసర్ మున్సిపల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు బొక్క సత్తిరెడ్డిలు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బొక్కోనిగూడ రోడ్డులో శుక్రవారం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల ఋణమాఫీలో భాగంగా గురువారం రూ.లక్ష మాఫీకి చర్యలు తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. గత పదేళ్ల పరిపాలనలో బీఆర్‌ఎస్ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల ఋణమాఫీ చేస్తామని చెప్పి మొదటి విడతగా లక్ష రుపాయలలోపు ఋణమాఫీకి శ్రీకారం చుట్టిందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఋణమాఫీతో రైతులు బ్యాంకు అప్పులు తీరుతాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సీఎం రేవంత్‌రెడ్డి రైతాంగానికి ఇచ్చిన హామీ ప్రకారం దేశంలో ఎక్కడా లేని విధంగా ఋణమాఫీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని బొక్క సోదరులు పేర్కొన్నారు.

## వనమహోత్సవంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

**ఘట్‌కేసర్, జూలై 19, ప్రభాతవార్త:** వనమహోత్సవంలో ప్రతిఒక్కరూ భాగస్వాములై ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని మున్సిపల్ కౌన్సిలర్ బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 3వ వార్డు పరిధిలోని ఎన్‌ఎఫ్‌సీనగర్ బీ2, దత్తాత్రేయనగర్ కాలనీల్లో శుక్రవారం కౌన్సిలర్ సంగీతరెడ్డి ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ కమీషనర్ సాబేర్‌ఆలీ ఆదేశాల మేరకు వివిధ రకాల మొక్కలను ప్రజలకు పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి ఐదు మొక్కలను పంపిణీ చేసి నాటి సంరక్షించాలని సూచించారు. ఈకార్యక్రమంలో వర్క్‌ఇన్‌స్పెక్టర్ మారుతీ, హరితహారం ఇంచార్జ్ శంభుప్రసాద్ పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 19, ప్రభాత వార్త:** ప్రతి ఒక్కరు తమ ఇంటితో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలో శుక్రవారం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో చైర్మన్ పర్యటించి పబ్లిక్ టాయిలేట్‌ను శుభ్రం చేయించారు. అనంతరం నారపల్లిలో పర్యటించి పెద్దచెరువులో దోమల నివారణకు చెరువులో అయిల్ బాల్స్ వేశారు. ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పూలకుండీల్లో పేరుకుపోయిన చెత్తతో పాటు వర్షపునీరు నిల్వఉండగా వాటిని తొలగించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు కమిషనర్ వేమన రెడ్డి, కౌన్సిలర్లు మోటుపల్లి పోచమ్మ, ఎస్. సుధాలక్ష్మి, నాయకులు మోటుపల్లి శ్రీనివాస్, సుర్వీ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వాణి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కేశంపేటలో అంబరాన్నంటిన రుణమాఫీ సంబరాలు

**కేశంపేట, జూలై19, ప్రభాతవార్త:** కేశంపేట మండలంలో రైతురుణమాఫీ సంబరాలు శుక్రవారం అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మండలం పరిధిలోని సంగెం కొత్తపేట కేశంపేట్ ప్రాంతాల్లో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశం మహిళా అధ్యక్షురాలు అనసూయ కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్ కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి పోమల్‌పల్లి మాజీ డిప్యూటీ సర్పంచ్ రమేష్ అల్వాల్ మాజీ జెడ్పిటిసి సురేష్ రెడ్డి మండల మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్ యువనేత శ్రీధర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి శ్రీకాంత్‌రెడ్డి లాలమోని చంద్రయ్య పెంటయ్య కోదూరు రాములు తైద పర్వతాలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జీ పామెన భీంభరత్



రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**షాబాద్, జూలై 19, ప్రభాతవార్త :** రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జీ పామెన భీంభరత్ అన్నారు. రైతు రుణమాఫీ సంబురాల్లో భాగంగా శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించినంతరం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, రైతులకు స్వీట్లు పంచుకుని, బాణసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు. రైతులకు గుదిబండగా మారిన పంట రుణాలను ఏకకాలంలో మాఫీ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి రైతుబాంధవుడుగా నిలిచాడన్నారు. ఈకార్యక్రమంలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నెంటూరి రవీందర్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి రాంరెడ్డి, సీనియర్ నాయకులు తమ్మలి రవీందర్, అక్తర్‌పాష, చల్లా మాధవరెడ్డి, అస్మత్‌పాష, సబ్బరిగారి రాజు, పెంటారెడ్డి, తొంట వెంకటయ్య, ఆశ్వక్‌అలీ, డీసీసీ ప్రధాన కార్యదర్శి చెన్నయ్య, మాజీ సర్పంచులు ముక్కు రవి, చెన్నయ్య, పెంటయ్య, బుచ్చయ్య, వెంకటేష్, యాదగిరి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల కిష్టారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నయ్య, నర్సింలు, నాయకులు సంతోష్‌రెడ్డి, సత్యం, మాణిక్యం, కృష్ణ, రమేష్, శ్రీనివాస్, నర్సింలు, బందయ్య, నరేందర్, బందయ్య, నరేందర్, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రధానోపాధ్యాయుడి సేవలు అభినందనీయం



పూడూరు మండలం కడుమూరు పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కృష్ణను సన్మానిస్తున్న గ్రామస్తులు, ఉపాధ్యాయులు

**పూడూరు, జూలై 19, ప్రభారవార్త ;** పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు క్రిష్ణచేసిన సేవలు అభినందనీయమని పలువురు గ్రామస్తులు కొనియాడారు. పూడూరు మండల పరిధిలోని కడుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 8సంవత్సరాలుగా ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి బదిలీపై కంకల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు వెళ్లిన చిన్ని క్రిష్ణను గ్రామస్తులు, ఉపాధ్యాయులు శాలవా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ఒకేఒక్క ఉపాధ్యాయుడుగా కొనసాగుతూ గతకొన్ని సంవత్సరాలుగా 10వ తరగతి ఉత్తీర్ణత శాతంలో మండలంలోనే అగ్రగామిగా నిలబెట్టారన్నారు. పాఠశాల అభివృద్ధితోపాటు 10వతరగతి నిర్వాహణకోసం కృషిచేసిన క్రిష్ణసేవలు మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రధానోపాధ్యాయులు మోసిస్, ఉపాధ్యాయులు రాంప్రసాద్, సంపత్, నాగేష్, హరీష్, అనూష, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్ష్మి, నాయకులు వెంకటస్వామిగౌడ్, ఎస్డి గౌస్, అఫ్జల్, యాది, వెంకట్ కుమార్‌గౌడ్, కానిస్టేబుల్ మల్లేశం, చిన్న బందయ్య విద్యా వాలంటీర్లు శేఖర్, పద్మ, కృష్ణవేణి, సునీత పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పార్కు స్థలాన్ని కాపాడాలని కమిషనర్‌కు వినతి

**ఘట్‌కేసర్, జూలై 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్‌లోని బ్యూటీనెస్ట్‌కాలనీలో పార్కు స్థలం ఆక్రమణకు గురి కాకుండా పరిరక్షించాలని కాలనీవాసులు ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. సర్వేనంబర్ 286లో బ్యూటీనెస్ట్ పేరుతో గతంలో వెంచర్ చేసి ప్లాట్లు విక్రయించగా చాలా మంది కొనుగోలు చేశారని ప్రజా అవసరాల కోసం పార్కు స్థలం కేటాయించారని తెలిపారు. ఈపార్కు స్థలంలో దేవాలయం పేరుతో పూజలు చేసి ఆక్రమించుకోవడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని విచారణ జరిపి కబ్జాకు యత్నించేవారిపై చర్యలు తీసుకొని పారు ్కను పరిరక్షించి అభివృద్ధి చేయాలని వారు కోరారు. ఆక్రమణ చేస్తున్న వారిలో ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉన్నారని బ్యూటీ నెస్ట్ వెంచర్‌లో పార్కు స్థలం కబ్జాపై ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశామని వారు తెలిపారు.

## జైపాల్‌కు ఘట్‌కేసర్ నాయకుల సన్మానం

**ఘట్‌కేసర్, జూలై 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన జరిపేటి జైపాల్‌ను ఘట్‌కేసర్ నాయకులు కలిశారు. ఈమేరకు జైపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎంబీసీ కార్పొరేషన్ ద్వారా వెనుకబడిన వర్గాలకు ఉపాధి కల్పించి వారి సంక్షేమానికి జైపాల్ కృషి చేస్తారని వారు పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ నాయకులు వరికుప్పల లింగస్వామి, కంది సత్యం, ఒర్సు వెంకటేశ్, రూపని చంద్రయ్య, వి.మల్లేశ్, బి.రవి, బి.అత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య..పాలిటెక్నిక్‌కు ప్రాముఖ్యత

**ఘట్‌కేసర్, జూలై 19, ప్రభాతవార్త:** సమాజంలోని వివిధ రంగాల్లో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడంలో పాలిటెక్నిక్ విద్య కీలకపాత్ర పోషిస్తుందని ప్రముఖ విద్యావేత్త-మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ జాలాది శ్రీనివాస్‌రావు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ సంస్కృతి కళాశాలలో జరిగిన పాలిటెక్నిక్ ఓరియెంటేషన్ కార్యక్రమలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సైకాలజిస్ట్-అతిథి వక్తగా అభిషేక్ సింగంశెట్టి, డైరక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కె.శివకేశవరెడ్డి, వైఎస్ ప్రిన్సిపాల్ జె.మోహన్‌లు పాల్గొని మాట్లాడుతూ పాలిటెక్నిక్ కోర్సు ప్రాధాన్యతపై వారు తెలియజేశారు. కళాశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని నిబద్ధత, అభివృద్ధి, కళాశాల ఎంపికపై విశ్వాసంపై స్వాగతించారు. పాలిటెక్నిక్‌లో నూతనంగా చేరిన 400 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆషాడ బోనాలకు రండి

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించిన రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్‌యాదవ్, దేవాదాయశాఖ, ఆలయ అధికారులు**



సిఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందిస్తున్న దృశ్యం

**బేగంపేట జూలై 19, ప్రభాతవార్త :**
సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆషాడ బోనాల ఉత్సవాలకు తప్పకుండా రావాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుక్రవారం ఆహ్వానం అందింది. మహాకాళీ ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్‌రెడ్డి, వేద పండితులు వేణు మాధవశర్మ, ప్రధాన అర్చకులు రామతీర్థశర్మ, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజారామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు తదితరులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కల్సి ఆహ్వాన పత్రికను అందించారు.

ఈ సందర్భంగా శ్రీఉజ్జ యినీ మహాకాళీ ఆషాడ బోనాల ఉత్సవాలకు తప్పక హాజరు కావాలంటూ ఆహ్వానించారు.

# కఠినచట్టాలు చేసినా ఆగని అకృత్యాలు

**◆ మహిళలు, చిన్నపిల్లలపై పెరుగుతున్న వేధింపులు ◆ ఆరునెలల్లో 210 పోక్సో కేసులు నమోదు**



**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:**
మహిళలపై విద్యార్థినీలపై రోజురోజుకూ వేధింపులు పెరిగిపోతూన్నాయి. ఈమెయిల్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లతో మహిళలను బెదిరిస్తున్న కేసులు కామన్ అయ్యింది. ఇప్పటివరకు వేధింపులకు గురవుతున్న బాధితుల్లో ఎక్కువశాతం సాఫ్ట్‌వేర్ ఎంప్లాయిస్, కాలేజీ విద్యార్థులే ఉన్నారు. అయితే మగవారితో ఉన్న చిన్న చిన్న పరిచయాలతోనే వేధింపులకు గురవుతున్నారని పోలీసుల దర్యాప్తులో తేలుతుంది. దేశంలో ప్రతిమూడు నిమిషాలకు ఒక నేరం జరుగుతూనే ఉంది. ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలపై అఘాయిత్యాలు పెచ్చుమీరుతున్నాయి. మారిన సామాజిక పరిస్థితులు, స్థితిగతుల మూలంగా ఎక్కువగా అత్యాచారానికి గురయ్యే విధంగా పురిగొల్పుతున్నాయి. తండ్రి స్థాయిలో ప్రేమానురాగాలు పంచాల్సినవారే పైశాచికంగా లైంగిక దాడులకు పాల్పడమనేది ఊహించుకోలేని పరిస్థితి. ఇలాంటి వేధింపులు భరించలేక కొంత మంది ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి.

**కన్నకూతురిపై తండ్రి అత్యాచారం...**
కంటికి రెప్పలా కాపాడాల్సిన తండ్రే మృగంలా మారాడు. అభంశుభం తెలియని చిన్నారిపై సభ్య సమాజం తలదించుకునేలా దారుణానికి ఒడిగట్టాడు. తప్పతాగి 12ఏళ్ల కన్నకూతురిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే ఒడిశాకు చెందిన ఓవ్యక్తి(36) హైదరాబాద్‌కు వచ్చి మేడిపల్లి, సాయినగర్ కాలనీలో ఉంటూ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అతనిని భార్యవదిలిపెట్టిపోవడంతో తల్లితో ఉంటున్నాడు. కూతురు(12)ను హాస్టల్‌లో ఉంచి చదివిస్తున్నాడు. కాగా కొన్నిరోజుల కిందట కూతురుకు జ్వరంరావడంతో ఇంటికి తీసుకు వచ్చాడు. ఇంట్లో తల్లిలేని సమయంలో అర్ధరాత్రి మద్యం మత్తులో కూతురుపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలికకు జరిగిన విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

**మీర్‌పేట్‌లో మైనర్ బాలికపై అత్యాచారం ..**
ప్రతిరోజు మనచుట్టూ అనేక సంఘటనలు జరుగుతున్న కానీ చాలామంది వాటిని పట్టించుకోకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అనేక సంఘటనలు జరుగుతున్నా.. కానీ చాల మంది వాటిని పట్టించుకోకుండా చూసీచూడటన్లుగా వ్యవహరిస్తున్నారు. అనేక చోట్ల మహిళలపై దాడులు జరుగుతున్నా అందుకు సంబంధించిన వీడియోలు వైరల్ అవుతన్నా కానీ చాలామంది వారింట్లో పిల్లలు, మహిళల భద్రతపై అలసత్వం వహిస్తున్నారు. తాజాగా రెండు రోజుల క్రితం మీర్‌పేట్‌లో 12 ఏళ్ల బాలికపై 24ఏళ్ల యువకుడు పలుమార్లు అత్యాచారానికి పాల్పడటంతో ఆ అమ్మాయి గర్భం దాల్చిందని ఆరోపణలు వచ్చాయి. బీహార్ నుంచి వలసవచ్చిన అమ్మాయి తల్లిదండ్రులు ఆమె పరిస్థితిని గుర్తించడంతో ఈపరిస్థితి వెలుగులోకి వచ్చింది. నిందితుడిపై పోక్సో చట్టంకింద కేసు నమోదు చేసి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**ఆరునెలల్లో 219 పోక్సో కేసులు...**
ఎన్ని చట్టాలు వచ్చినా బాలికలపై లైంగిక వేధింపులు మాత్రం రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. కఠినశిక్షలు, నిర్భయ చట్టాలు, పోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేసినా నేరం చేయడానికి నిందితులు వెనుకాడటం లేదు. ఎందుకంటే వాటి అమలు విషయంలోని లొసుగులే వారికి ధైర్యాన్నిస్తున్నాయనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. తప్పు చేసిన వారిలో చాలా తక్కువ శాతం మందికే శిక్షపడటంతో నిందితులు బరితెగిస్తున్నారని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. హైదరాబాద్‌లో గత ఆరునెలల్లో 219 పోక్సో కేసులు నమోదయ్యాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు చూస్తే కలవరానికి గురిచేస్తున్నాయి. తండ్రి, బాబాయి, మామ, అన్న, తాత అనే తేడా లేకుండా సొంతవారే కామాంధులుగా మారుతున్నారు. గతేడాదిలో మొత్తం 273 పోక్సో కేసులు నమోదైతే ఏపడాది ఆరునెలల్లోనే 219 నమోదు కావడం విస్మయానికి గురిచేస్తుంది.

### ఋుతుపవనాలు వచ్చి 40 రోజులవుతున్నా...

# జంట జలాశయాలకు చుక్క నీరు రాలేదు

**ఒక్క భారీ వర్షం వచ్చినా నిండుకుండల్లా మారనున్న జలాశయాలు**
**గండిపేట నుంచి రోజూ 28 ఎంజిడిల నీరు సిటీకి సరఫరా**

**హైదరాబాద్, జూలై 19 ప్రభాతవార్త :**
ఈసారి వర్షాకాలంలో ఋుతుపవనాలు వచ్చి 40 రోజులవుతున్నా ఆశించిన వర్షాలు కురువడం లేదు. దశాబ్దాల కాలం నుంచి రాజధాని హైదరాబాద్ మహానగర వాసుల దాహార్తిని తీరుస్తున్న జంట జలాశయాలలోకి చుక్క నీరు కూడా కొత్తగా వచ్చి చేరలేదు. ఒక్క భారీ వర్షం కురిసినా జంట జలాశయాలుగా పిలువబడుతున్న గండిపేట, హిమాయత్ సాగర్ జలాశయాలు నిండుకుండల్లా మారే అవకాశాలున్నాయి. కృష్ణా, గోదావరి నదీ జలాలను మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తుండడం వలన ఈ రెండు జలాశయాల నీటి వాడకం చాలావరకు తగ్గిపోయింది. వేసవి కాలంలో నదీ జలాల తరలింపు తగ్గిన సమయంలోనే గండిపేట, హిమాయత్‌సాగర్ జలాలను రాజధాని ప్రజలకు సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం ప్రతీ రోజు గండిపేట నుంచి 28.ఎంజిడిల నీటిని నగరానికి సరఫరా చేస్తున్నారు. గండిపేట జలాశయం పూర్తి నీటి మట్టం 1790 అడుగులు కాగా ప్రసుత్తం 1779.20 అడుగులు అంటే 1.856 టిఎంసిల నీరుంది. మరో 10.అడుగుల నీరు వస్తే ఈ జలాశయం నిండుకుంటుంది. గత ఏడాది 19 జూలై నాడు 1783.85 అడుగుల నీరు అంటే 2.642 టిఎంసిల నీరుండేది. ఈ సారి కంటే గత ఏడాదే 4.50.అడుగుల నీరు అధికంగా ఉండేది. ఈనెల 10వ తేదీన గండిపేటలో 1779.55 అడుగుల నీరుండేది. అలాగే హిమాయత్ సాగర్ జలాశయం పూర్తి సామర్థ్యం 1763.50 అడుగులు కాగా ప్రస్తుతం 1755.55 అడుగుల నీరుంది.

ఈ జలాశయం మరో 8 అడుగుల కొత్త నీరు వస్తే నిండుకుంటుంది. రంగారెడ్డి జిల్లాలోనే శంకర్‌పల్లి, మోమిన్‌పేట, వికారాబాద్, చేవెళ్ల, మొయినాబాద్ మండలాల పరిధుల్లో భారీ వర్షాలు కురిస్తే ఆ వరద నీరంతా వాగుల్లోకి వెళ్లి జంట జలాశయాలలోకి వచ్చి చేరుతుంది. ప్రస్తుతం నగరానికి సరఫరా చేస్తున్న తీరుగానే జంట జలాశయాల నుంచి నీటిని సరఫరా చేస్తే ప్రస్తుతమున్న నీరు ఏడాది వరకు సరిపెట్ట వచ్చని జల మండలి అధికారులు అభిప్రాయపడుతున్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేసిన ధర్మకర్తల మండలి

**చాంద్రాయణగుట్ట, జూలై 19 ప్రభాతవార్త :** లాల్‌దర్వాజ పూల్‌బాగ్ చారిత్రాత్మక శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్తలమండలి నూతన కమిటీ శుక్రవారం బాధ్యతలుచేపట్టింది. ఆలయ ధర్మకర్తల మండలి కమిటీ ట్రస్టీలుగా బి.లెనిన్‌బాబు, అమరేశ్వర్‌రెడ్డి, పి.వెంకటేశ్వర్‌రావు, బి. మధుసూధన్, ఆర్. మురళీధర్, ఎం.మోహన్ రెడ్డి, పి.శైలజ, ఎక్స్ అఫీషియో మెంబర్‌గా మోహనాచారిలను రాష్ట్ర దేవాదాయ ధర్మదాయశాఖ నియమించింది. ఈ మేరకు చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బోయ నగేష్ సమక్షంలో లెనిన్‌బాబును ఆలయ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ ట్రస్టీలను దేవాదాయశాఖ అధికారి కె.సురేందర్ కుమార్, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎన్.శ్రీనివాస్‌లు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుర్గేష్ గౌడ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం

**యూసుఫ్‌గూడ, జూలై 19, ప్రభాతవార్త :**
డ్యూటీకి అని వెళ్లిన యువతి అదృశ్యమైన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం రహ్మత్ నగర్‌లో నివసించే రాము చెఫ్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అతడి భార్య సోదరి కుమార్తె 18ఏళ్ళ యువతి అమీర్‌పేటలోని ఓ షాపింగ్ మాల్‌లో పనిచేస్తుంది. ఈనెల 18న ఉదయం యువతి డ్యూటీకి వెళ్లింది. సాయంత్రం వరకు తిరిగి రాలేదు. ఆ సమయంలో అతని బావ మరిదికి గుర్తు తెలియని వ్యక్తినుంచి ఫోన్ వచ్చింది. తాను పలాసా జిల్లానుంచి మాట్లాడుతున్నానని షాపింగ్ మాల్‌లో పనిచేసే యువతి బాయ్‌ఫ్రెండ్ అని చెప్పుకొచ్చాడు. తాను ఆ యువతిని పెళ్ళి చేసుకుంటున్నట్టుగా ఫోన్‌లో చెప్పి కట్‌చేసి స్విచ్ఛాఫ్ చేశాడు. దానితో రాము వెంటనే ఈ విషయాన్ని మధురానగర్ పోలీసులకు తెలపడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అనుభవం ఉన్న వైద్యులు చిన్న చిన్న ఆసుపత్రులకు బదిలీ

**బూడిదలో పోసిన పన్నీరులా వారి అనుభవం**

**హైదరాబాద్, జూలై 19 ప్రభాతవార్త :**
ప్రభుత్వాలు అనుభవజ్ఞునైన వారి సేవలు వినియోగించుకోడానికి ప్రాధాన్యతనిస్తుంటాయి. నిత్యం ప్రజలకు సేవలందించడంలో నిమజ్ఞమయ్యేవారికి ప్రాధాన్యతనిచ్చి సరైనస్థానంలో కూర్చోబెడతాయి. అనుభవం ఉన్నవారి సేవలు పొందడం ప్రభుత్వ లక్ష్యం. కాని వైద్యశాఖలు అనుభవం పనికిరాకుండా పోయేలా ఉంది. నిత్యం వేల సంఖ్యలో రోగులకు ఎంతో విలువైన సేవలు అందించిన వారికి కేవలం రెండు, మూడు వందలకు మించిరాని ఆసుపత్రులకు బదిలీ చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎంతో అనుభవం ఉండి, అంకితభావంతో విధులు నిర్వహించేవారి సేవలను మరింతగా ఉపయోగించుకోవాల్సి ఉండగా వారి సేవలను పరిమితానికే ఉపయోగపడేలా చిన్నచిన్న ఆసుపత్రులకు బదిలీ చేయడం పట్ల విమర్శలు వస్తున్నాయి. సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా దాదాపు నాలుగు సంవత్సరాలపాటు అత్భుతమైన సేవలు అందించిన డాక్టర్ రాజారావును యాదాద్రి భువనగిరిలోని కేవలం 150 పడకలు కూడా లేని అతిచిన్న మెడికల్ కాలేజీకి సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు. గాంధీ ఆసుపత్రిలో నిత్యం రెండు వేలకు మించి రోగులు వైద్యసేవలు పొందుతారు. దాదాపు 35 వివిధ విభాగాలు రోగులకు వివిధ రకాల సేవలు అందిస్తారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రధానమైన ఆసుపత్రి సూపరింటెండ్‌గా విధులు నిర్వహించిన ఆయనను అతి చిన్న కాలేజీకి సూపరింటెండెంట్‌గా నియమించడం చర్చనీయాంశమైంది. కరోనా సమయంలో దాదాపు 75వేల మందికి ప్రాణాలకు తెగించి ఎంతో విలువైన సేవలు అందించి ప్రాణాలను కాపాడారు. అలాగే గాంధీ ఆసుపత్రి అభివృద్ధిలో ఎంతో కీలకంగా వ్యవహరించారు. అప్పటి వైద్యశాఖ మంత్రులతో పలుమార్లు గాంధీ ఆసుపత్రి దుస్థిని వివరించి నిధులు సమకూర్చుకొని అభివృద్ధి సాధించడంలో కీలకంగా వ్యవహరించారు. అలాంటి వైద్యుడిని చిన్న కళశాలకు బదిలీ చేయడం పట్ల విమర్శలు వస్తున్నాయి. అలాగే గాంధీ వైద్య కళాశాల ప్రన్సిపాల్‌గా విధులు నిర్వహించిన డాక్టర్ రమేష్‌రెడ్డిని కూడా భువనగిరిలోని మెడికల్ కాలేజీకి ప్రన్సిపాల్‌గా నియమించారు. ఇలాంటి బదిలీల వల్ల రోగులకు అందాల్సిన ఎంతో విలువైన సేవలను దూరం చేయడమేనని, ప్రభుత్వం మరోసారి ఆలోచించాలని అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదిలా ఉండగా ఉస్మాయినా ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగేందర్ పరిస్థితి కూడా అలాగే ఉంది. తెలంగాణ రాష్ట్రంలోనే కీలకంగా ఉన్న ఆసుపత్రిలో బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఎంతో మెరుగైన వైద్య సేవలు అందించారు. వైద్య సేవల్లో తనకంటు ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్నారు. దాదాపు 5 సంవత్సరాల పాటు అత్భుతమైన సేవలు అందించారు. ఎంతో అనుభవం ఉన్న ఆయన సేవలు వినియోగించుకోవడం కాకుండా మహేశ్వరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు. ఎంతో అనుభవంతో అత్భుతమైన సేవలు అందిచిన వీరిని గుర్తింపులేని ఆసుపత్రులకు బదిలీ చేసి ప్రాధాన్యతను కోల్పోయేలా చేశారని విమర్శిస్తున్నారు.

**విధి నిర్వహణలో నాలుగేళ్లు...**
విధి నిర్వహణలో నాగుగేళ్లు పూర్తి చేసుకన్న వైద్యులను పెద్ద సంఖ్యలో బదిలీ చేసినప్పటికి కొందరి పట్ల మాత్రం ఉదాసీనంగా వ్యవహరించారనే విమర్శలు ఉన్నాయి. నిబంధనలు అందరికి ఒకే విధంగా పాటించి ఉంటే సమస్యే ఉండకపోవచ్చు కాని ఎంతో అనుభవం ఉన్నవారిని చిన్న చిన్న ఆసుపత్రులకు బదిలీచేసి కొందరిని మాత్రం దశాబ్దాలు గడుస్తున్న వారిని మాత్రం బదిలీ చేయడం లేదు. దీంతో ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. సికింద్రాబాద్ గాంధీ, ఉస్మానియా ఆసుపత్రిలో దాదాపు 36 మంది నాలుగేళ్లకు పైగా తిష్టవేసుకొని ఉన్నవారే. ప్రత్యేక కోటా కింద వారిని బదిలీచేయకపోవడంపట్ల విమర్శిస్తున్నారు. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో ఇద్దరిద్దరు ప్రొఫెసర్‌లు 15నుంచి 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రత్యేక కోటా పేరుతో వారిని బదిలీ చేయకపోవడం చర్చనీయంశంగా మారింది.

# అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి

**నిజాంపేట్, జూలై 19, ప్రభాతవార్త**
అంగన్‌వాడీ కేంద్రాలను కొత్త విధానంలోకి తీసుకు రావడంతోపాటు, మరోవైపు బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అమ్మమాట – అంగన్‌వాడీ బాట కార్య క్రమానికి శ్రీకారం చుట్టిందని మేయర్ కోలన్ నీలా గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బాచుపల్లి 19వ డివిజన్‌పరిధి అంగన్‌వాడీ కేంద్రంలో రాష్ట్ర మహిళా భివృద్ధి, శిశు సంక్షేమశాఖ అమ్మమాట – అంగన్ వాడీ బాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, చిన్నారులతో అక్షరాభ్యసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండున్నరేళ్ల వయస్సు నుంచి ఐదేళ్ల పిల్లల వరకు ఆకర్షితులయ్యేలా అంగన్‌వాడీ కేంద్రా లను ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని, చదువు, ఆరోగ్యం తో పాటు పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు, నూతన బోధన పద్దతులతో అంగన్‌వాడీ కేంద్రాలు ప్రతీ అంశంలోనూ మెరుగుపడుతున్నాయన్నారు. అదేవిధంగా గర్భిణీలు, బాలింతలకు, చంటిపిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలు గురించి తెలియజేశారు. అనంతరం చిన్నారులకు, తల్లులకు ఆపిల్ పండ్లు, అరటిపండ్లు, బిస్కెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్, నాయకులు చంద్రగిరి సతీష్, మహిళా నాయకురాలు సబితజలంధర్‌రెడ్డి, ఐసీడీఎస్ ఆఫీసర్, సీడీపీఓ శారద, సూపర్‌వైజర్ రేణుక, అంగన్‌వాడీ టీచర్లు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైక్రోసాఫ్ట్ ఎఫెక్ట్

- ఎయిర్‌పోర్టులో ప్రయాణీకులకు టెన్షన్
- సర్వర్‌లో టెక్నికల్ సమస్యలతో
- 35 విమాన సర్వీసులు రద్దు
- సేవలన్నింటా అడ్డంకులే
- కంప్యూటర్లలో బ్లూస్క్రీన్ ఆఫ్ ఎర్రర్ దర్శనం



**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:**
ఒక్కసారిగా సర్వర్లు డౌన్ అయిన కారణంగా ప్రపంచ వ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ విండోస్ పనిచేయడం ఆగిపోయిన నేపథ్యంలో, నగరంలోని వివిధ సర్వీసులకు తాత్కాలిక అంతరాయం ఏర్పడింది. శుక్రవారం దాదాపు ఆరు గంటల కంటే ఎక్కువ సమయం మైక్రోసాఫ్ట్ సర్వర్లు డౌనయినట్లు తెలుస్తోంది. సాఫ్ట్‌వేర్‌లో ఔటేజ్ సమస్య కారణంగా ఇబ్బందులు తలెత్తినట్లు ఐటీ నిపుణులు గుర్తించారు. ఈ సమస్యను 'బ్లూస్క్రీన్ ఆఫ్ డెత్ ఎర్రర్' అంటారని, దీని ప్రభావంతో అంతర్జాతీయంగా విమానాశ్రయాలు, ఆరోగ్య సంస్థలు, ఇతర అత్యవసర సేవలు, టెలివిజన్, వార్తా స్టేషన్లు, బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు, మార్కెట్లు, రైల్వే, స్టాక్ ఎక్స్ఛేంజి సేవలు, టెకీ కంపెనీలు, స్వతంత్రంగా పనిచేసే ఫ్రీ లాన్సర్ల వద్ద ల్యాప్‌టాప్‌లు సైతం పనిచేయడం ఆగిపోయాయని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిపుణులు సోషల్ మీడియా వేదిక ద్వారా వెల్లడించారు. దీంతో ఆయా రంగాలకు చెందిన కోట్లాది ప్రజలు పనుల్లోనూ, లావాదేవీల్లోనూ అంతరాయం ఏర్పడడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విడోస్ 10,11 ఓయస్‌లతో పాటు 365 యాప్‌లు, సర్వీసుల్లో సమస్య తలెత్తిందని అధికారులు తెలిపారు.

ముఖ్యంగా విమాన సర్వీసులకు భారీగా అంతరాయం కలగడంతో పెద్దమొత్తంలో డబ్బు నష్టం జరిగింది. ఒక్కసారి విమానం క్యాన్సిలయితే లక్షల్లో నష్టం జరిగుతుందని నిపుణులు చెబుతున్నారు.

అటువంటిది కొన్ని గంటల పాటు సర్వర్లు డౌనవ్వడం వల్ల కలిగే నష్టం మరింత ఎక్కువ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యం లో హైదరాబాద్‌లోని విమానాశ్రయాల్లో ప్రయాణికులు గంటల తరబడి పడిగాపులు కాశారు. ఎన్నో చోట్ల బ్యాంకింగ్ ట్రాన్సాక్షన్లు ఆగిపోవడంతో ఫ్లైట్లు క్యాన్సిల్ అయ్యాయి. ఎయిర్‌పోర్ట్‌లో డిస్‌ప్లే బోర్డులు కూడా పనిచేయని కారణంగా అధికారులు మాన్యువల్ బోర్డులు ఏర్పాటుచేసి రద్దయిన విమానాల వివరాలు రాశారు. అంతే కాకుండా ప్రయాణికులందరికీ బోర్డింగ్ పాసులను కూడా చేత్తో రాసి ఇస్తున్నట్లు విస్తారా, స్పైస్ జెట్, ఇండిగో తదితర సంస్థలు వెల్లడించాయి. మైక్రోసాఫ్ట్ క్రాష్ అవ్వడాన్ని విశ్లేషిస్తూ సామాజిక మాధ్యమాల్లో కామెంట్లు వెల్లువెత్తాయి. ఈ సమస్య ప్రపంచ వ్యాప్తంగా కనిపిస్తున్నందువల్ల ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో బ్లూస్క్రీన్ ఆఫ్ డెత్ అనే హ్యాష్ ట్యాగ్ దుమారం రేపుతోంది.

# సంక్షేమ వసతి గృహాలు పరిశుభ్రత పాటించాలి

**మెనుప్రకారం నాణ్యమైన ఆహారం, వసతి సౌకర్యం అందించాలి**
**వివిధ సంక్షేమశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదేశం**



మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:**
వర్షాకాలంలో వసతి గృహాలు, గురుకులాల్లోని విద్యార్థులకు డెంగీ, చికెన్ గున్యా, విషజ్వరాలు లాంటి వ్యాధులు ప్రభలకుండా వసతిగృహాలల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ వసతి గృహాల అధికారులు, గురుకులాల ప్రిన్సిపల్స్‌తో నిర్వహించకున్న సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని వసతిగృహాలు, గురుకులాల్లో పరిశుభ్రత, కిచెన్ నిర్వాహణ కుక్ బాధ్యతలు, మెను ప్రకారం ఆహారం, జ్వరం కేసులపై నిఘా, మేజర్ లేదా మైనర్ రిపేర్లు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం ఇతర మెటీరియల్ పంపిణీ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లోని విద్యార్థుల కెరీర్ నిర్మించడంలో రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్య, మెరుగైన వసతిని అందిస్తుందన్నారు. వసతిగృహాలల్లోని విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే పరిసర ప్రాంతాల్లో చెత్తా చెదారం, నీటి నిల్వ లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రతిశుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. కిచెన్ నిర్వాహణలో కుక్ యొక్క బాధ్యత, పాత్ర చాలా కీలకమన్నారు. వంటమనిషి స్వీయ పరిశుభ్రత పాటించాలని, వంటచేసేటప్పుడు హెడ్ క్యాప్, చేతి తొడుగులు వాడాలని విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు. అలాగే జ్వరపీడితులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా మెడికల్ క్యాంపులను నిర్వహించాలని అన్నారు. హాస్టళ్లు, గురుకులాల్లో మేజర్, మైనర్ మరమ్మత్తులు చేపట్టాలని యూనిఫామ్స్, పుస్తకాలు పంపిణీ చేయాలని, గత సంవత్సరం 10వతరగతి ఫలితాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కులాంతర వివాహాలు చేసుకున్న ఇద్దరు జంటలకు ఒకొక్కరికి 2.50,000 విలువగల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్స్‌ను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ శాఖ అధికారులు పెరిక యాదయ్య, కోటజీ, ఆశన్న, ఇలియాజ్ అహ్మద్, వసతి గృహాల సంక్షేమాధికారులు, గురుకులాల ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ కేసుల గుర్తింపు వేగవంతం చేయాలి

**జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి**

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:**
వర్షాల నేపథ్యంలో నగరంలో వ్యాధులు ప్రభలకుండా పారిశుద్ధ్య నిర్వాహణ సజావుగా జరగాలని, దీనిపై ఆయా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షించాలని జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి కాట ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం జోనల్ కమిషనర్లు, అడిషనల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై సూచనలు చేశారు. ఈసందర్భంగా అమ్రపాలి మాట్లాడుతూ వర్షాల కారణంగా రోడ్లపై ఏర్పడిన పాట్‌హోల్స్‌లను ఎప్పటికప్పుడు పూడ్చివేయాలని తెలిపారు. శానిటేషన్ నిర్వాహణతోపాటు, శానిటేషన్ వర్కర్స్ హాజరు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ కేసులను ఎప్పటికప్పుడు గుర్తించి, సంబంధిత సమాచారాన్ని సకాలంలో అందించాలని, అదేవిధంగా డెంగ్యూ కేసులు పెరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. చెరువులు, నాళాల వద్ద ఎలాంటి భవన నిర్మాణాల వ్యర్థాలు, సాలిడ్ వేస్ట్ ఉండకూడదని స్పష్టం చేశారు. ఈవిషయంపై సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు.

# అట్టహాసంగా ప్రారంభమైన లాల్‌దర్వాజ బోనాల జాతర



శిఖర పూజా, ధ్వజారోహణతో ఉత్సవాలు ప్రారంభిస్తున్న సిపి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, సౌత్‌జోన్ డిసిపి స్నేహ మెహ్రా, జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ కమిషనర్ వెంకన్న

**చాంద్రాయణగుట్ట, జూలై 19 ప్రభాతవార్త,**
హైదరాబాద్ పాతబస్తీ ఆషాడమాసంలో వైభవంగా జరుపుకునే చారిత్రాత్మక లాల్‌దర్వాజ శ్రీ సింహవాహిణి మహంకాళి దేవాలయం 116వ వార్షిక బోనాల జాతర ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా శాస్త్రోక్తంగా వేద పండితులు, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం అమ్మవారికి గణపతి హోమం, సప్తశతి పారాయణం, ప్రవచనాలు, దేవి అభిషేకం, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు అమ్మవారి ఆలయానికి నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి దక్షిణ మండలం డిసిపి స్నేహ మెహ్రా, జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ కమిషనర్ వెంకన్నతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రాజేందర్ యాదవ్ ఆలయ కమిటీ సభ్యులతో కలిసి డప్పుదరువులు, మంగళ వాయిద్యాలతో పూర్ణ కుంభంతో కమిషనర్‌లకు ఘనంగా స్వాగతం పలికారు. కమిషనర్‌లు కె.శ్రీనివాస్‌రెడ్డి, సౌత్ జోన్ డిసిపి స్నేహ మెహ్రా, వెంకన్న ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి ఆలయం పై శిఖర పూజ, ధ్వజారోహణ గావించి 11 రోజుల పాటు జరిగే బోనాల జాతర ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ ప్రతినిధులు కమిషనర్‌లను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఎ.మాణిక్ ప్రభుగౌడ్ అమ్మవారికి తొలిబోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి షేక్ జహంగీర్, ఆలయ కమిటీ మాణిక్‌ప్రభు గౌడ్, రాజ్ కుమార్ యాదవ్, షీరా రాజ్ కుమార్, బంగ్లా రాజు యాదవ్, చంద్ర కుమార్, వినోద్ కుమార్, శేషు నారాయణ, గడ్డ రవి తదితరులు పాల్గొన్నారు.

**బోనాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి**
**సిపి కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి,**
తెలంగాణలో ఆషాడమాసంలో పాతనగరంలో సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే బోనాలకు లాల్‌దర్వాజ సింహవాహిణి మహంకాళి అమ్మవారికి ఎంతో చరిత్ర ఉందని అన్నారు. ఈ సంవత్సరం తన చేతులమీదుగా బోనాల ఉత్సవాలు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. బోనాల ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని అన్నారు. ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అన్ని దేవాలయాలవద్ద కావాల్సిన ఏర్పాట్లు చేసిందని అన్నారు. ఎక్కడ ఎలాంటి అసౌకర్యాలు లేకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ నెల 28, 29వ తేదిన జరిగే అమ్మవారి బోనాల పండుగకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేసి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు